## క్లుప్తంగా

### డైనింగ్ హాల్ నిర్మాణానికి భూమిపూజ


భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు

మంచిర్యాలటౌన్: పట్టణంలోని మైనారిటీ షాదీఖానా ఫంక్షన్‌హాల్‌లో రూ.19లక్షలతో డైనింగ్ హాల్ భవనానికి అదనపు గదుల నిర్మాణం కోసం శుక్రవారం ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, కౌన్సిలర్లు మినాజొద్దీన్, సుదమల్ల హరికృష్ణ, పోరెడ్డి రాజు, నాయకులు గౌస్, తాజ్, రవీందర్‌రావు పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడి ఎన్నిక**

మంచిర్యాలటౌన్: పట్టణ బీఆర్ఎస్ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా హైటెక్‌సిటీ కాలనీకి చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకులు ఖాజా అంజత్‌ఖాన్‌ను శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్నుకుని, నియామకపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య, బీఆర్ఎస్ యువ నాయకులు నడిపెల్లి విజిత్‌రావు నాయకులు పాల్గొన్నారు.

### మున్నూరు కాపు ప్లీనరీని విజయవంతం చేయండి

నస్పూర్: హైదరాబాద్‌లో ఈ నెల 27న నిర్వహించే మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్లీనరీని విజయవంతం చేయాలని మున్నూరుకాపు సంఘం యువజన రాష్ట్ర కార్యదర్శి గుర్రపు సతీష్ పటేల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్లీనరీకి అపెక్స్ కౌన్సిల్ చైర్మన్ మంత్రి గంగుల కమలాకర్, రాజ్యసభ సభ్యులు మున్నూరు కాపు సంఘం గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర, అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ పుటం పురుషోత్తంపటేల్, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య, తదితరులు హాజరవుతారని తెలిపారు. ప్లీనరీకి రాష్ట్రవ్యాప్తంగా రాజకీయాలకతీతంగా ఉన్న మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు, కుల పెద్దలు, అధికార, అనధికార ప్రముఖులు హాజరుకావాలని తెలిపారు.

### జంక్షన్ల వద్ద రోడ్డు వెడల్పు పనులు చేయాలి


సూచనలు చేస్తున్న మున్సిపల్ చైర్మన్

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మీ థియేటర్ చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, వెంకటేశ్వర థియేటర్ చౌరస్తా, ఐబీ చౌరస్తాల్లో నిర్మిస్తున్న జంక్షన్ల వద్ద రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని లక్ష్మీ థియేటర్ చౌరస్తాలో శుక్రవారం జంక్షన్ వద్ద రోడ్డు వెడల్పు కోసం తొలగించాల్సిన విద్యుత్ స్తంభాలను మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఇంజినీర్ మధుకర్, ఏఈ రాజేందర్, కౌన్సిలర్లతో కలిసి శుక్రవారం పరిశీలించారు.

### పోస్టర్ ఆవిష్కరణ

నస్పూర్: సింగరేణి విజిలెన్స్ విభాగం విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2023కు సంబంధించిన పోస్టర్‌ను శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. వారోత్సవాలు ఈ నెల 16నుంచి సెప్టెంబర్ 15వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

### ఏరియా ఆసుపత్రి ఫిట్ కమిటీ ఎన్నిక

రామకృష్ణాపూర్: రామకృష్ణాపూర్‌లోని సింగరేణి ఏరియా ఆసుపత్రి ఏఐటీయూసీ ఫిట్ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నట్లు యూనియన్ బ్రాంచి కార్యదర్శి అక్బర్‌అలీ తెలిపారు. ఫిట్ కమిటీ ఉపాధ్యక్షులుగా సుజాత, షఫీ, ఫిట్ కార్యదర్శిగా నాగేందర్, సహాయ కార్యదర్శిగా రఘు, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీధర్, రామారావు, ప్రశాంత్, కోశాధికారిగా ప్రసాద్‌ను ఎనుకున్నట్లు తెలిపారు.

### తహసీల్దార్‌గా ప్రసాద్



నెన్నెల: మండల నూతన తహసీల్దార్‌గా కె.వై.ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో ఏఓగా విధులు నిర్వర్తించిన ప్రసాద్ అక్కడి నుంచి ధర్మారం మండలం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన బదిలీపై నెన్నెలకు వచ్చారు. తహసీల్దార్ ప్రసాద్‌కు ఎంపీపీ రమాదేవి, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.


వరలక్ష్మీ వ్రతం నిర్వహిస్తున్న మహిళ


దండేపల్లి: వరలక్ష్మీదేవికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు


బెల్లంపల్లి: పూజలు చేస్తున్న మహిళలు


మంచిర్యాలఅర్బన్: వ్రతాల్లో పాల్గొన్న భక్తులు, అర్చకులు

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు

భీమారం/జన్నారం/దండేపల్లి/మందమర్రిరూరల్/లక్సెట్టిపేట/తాండూర్/బెల్లంపల్లి/మంచిర్యాలఅర్బన్/రామకృష్ణాపూర్: జిల్లా వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రతాలు శుక్రవారం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఇళ్లలో, ఆలయాల్లో వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. పలుచోట్ల సామూహిక వరలక్ష్మీ వ్రతాలు చేశారు. పసుపు, కుంకుమలు వాయినంగా ఇచ్చిపుచ్చుకున్నారు. మహిళలు, భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అన్నప్రసాదాలు భక్తులకు పంపిణీ చేశారు.


రామకృష్ణాపూర్: వ్రత కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు


భీమారంలో వ్రతంలో పాల్గొన్న మహిళలు


తాండూర్: వ్రతం నిర్వహిస్తున్న మహిళలు


లక్సెట్టిపేట: శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో...


రోటిగూడలో వరలక్ష్మీ వ్రతం చేస్తున్న భక్తులు

# యువత ఉన్నత లక్ష్యాలు ఎంచుకోవాలి

- డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

మంచిర్యాలక్రైం: యువత ఉన్నత లక్ష్యాలు ఎంచుకొని వాటిని సాధించాలని మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ అన్నారు. పట్టణంలోని ట్రినిటీ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు, శుక్రవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరీ ఆదేశాల మేరకు మహిళల చట్టాలు, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, ఫోక్సో, ర్యాగింగ్, సైబర్ క్రైం, ట్రాఫిక్ రూల్స్, భద్రతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ.. పోలీస్‌శాఖ మహిళల భద్రత, రక్షణ కోసం ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందన్నారు. కార్యక్రమంలో మహిళ పోలీస్‌స్టేషన్ సీఐ ప్రవీణ్‌కుమార్, ట్రాఫిక్ సీఐ నరేష్ కుమార్, షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్సై హైమా, పాఠశాల కరస్పాండెంట్ థామస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కేకన్

**షీ టీమ్స్, సైబర్ క్రైమ్‌పై అవగాహన**

దండేపల్లి: షీటీమ్స్, సైబర్ క్రైమ్ నేరాలతో పాటు, ఫోక్సో చట్టాలపై మండలంలోని మదర్‌థెరిస్సా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. లక్సెట్టిపేట సీఐ కృష్ణ మాట్లాడుతూ.. మహిళల భద్రత కోసమే షీటీమ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏవైనా సమస్యలు తలెత్తితే షీ టీమ్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. వేధింపులు, ఏదైనా అఘాయిత్యాలు జరిగినప్పుడు, అత్యవసర సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలంటే 100కు డయల్ చేయాలన్నారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

జైపూర్: బూత్ స్థాయిలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని కర్ణాటక రాష్ట్ర ఎమ్మెల్యే కేశవ్‌ప్రసాద్ తెలిపారు. మండలంలోని షెట్‌పల్లి గ్రామంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి తాళ్లపల్లి కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే ప్రవాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. మండలంలో పార్టీ పరిస్థితి, బూత్ కమిటీ, పార్టీ కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సోతుకు సంజీవరావు, నాయకులు ఆరుముల్ల పోషం, అక్కల రమేశ్, డేగ నగేశ్, బల్ల వెంకటేశ్, చేగొండ శ్రీనివాస్ యాదవ్, ప్రశాంత్ గౌడ్, రాజేశ్, సతీశ్, మధుకర్, బేతు విజయ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కర్ణాటక ఎమ్మెల్యే కేశవ్ ప్రసాద్

# పేద విద్యార్థికి ఆర్థిక సాయం

భీమిని: కన్నెపల్లి మండల కేంద్రానికి చెందిన గొర్లపల్లి యోగేశ్వర్ అనే విద్యార్థి నీట్ ద్వారా నాగర్‌కర్నూల్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్‌లో సీటు వచ్చింది. ఆర్థిక స్థోమత లేని కిష్టయ్య–శాంత కూలీ దంపతుల కుమారుడు కళాశాలలో చేరేందుకు దాతల సాయం కోరాడు. ఈ విషయాన్ని భీమిని మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త సోమశెట్టి రాజేష్ అనే యువకుడు వాట్సాప్, ఫేస్‌బుక్‌లో పోస్టు చేయగా దాతలు స్పందించారు. శుక్రవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య రూ.10వేల నగదును అందజేయగా, నాగర్‌కర్నూల్‌కు చెందిన నరేష్‌యాదవ్ అనే యువకుడు స్పందించి ఫోన్‌పేకు రూ.50వేలు పంపించారు. మరో కొంతమంది యువకులు ఫోన్‌పే, గూగుల్ పే ద్వారా సుమారు రూ.15వేల వరకు పంపించారు. ఎంబీబీఎస్ ఐదు సంవత్సరాల కోర్సు పూర్తి చేయడానికి సుమారు రూ.6లక్షలు ఖర్చవుతాయని, దాతలు స్పందించి ఆర్థిక సాయం అందిస్తే డాక్టర్ అవుతానని, తన కళ నెరవేరుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో కష్టపడి చదివి సీటు సాధించానన్నారు. గూగుల్ పే ద్వారా 8688488171, తెలంగాణ గ్రామీణ బ్యాంకు అకౌంట్ నంబర్ 79073465591లకు ఆర్థిక సాయం చేయాలని కోరారు.


నగదు అందజేస్తున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే చిన్నయ్య

## సంక్షిప్త వార్తలు

**ఘనంగా బీపీ మండల్ జయంతి**

మందమర్రిరూరల్: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో బీసీకుల సంఘాల పితామహుడు బిందేశ్వర ప్రసాద్ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి కుల సంఘాల ఐక్యవేదిక సమితి జిల్లా అధ్యక్షులు పెద్దపల్లి సత్యనారాయణ హాజరై బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పద్మశాలీలు రాజకీయంగా ఎదగాలి**

జైపూర్: పద్మశాలీలు రాజకీయంగా, ఆర్థికంగా మరింత ఎదగాలని, కలిసికట్టుగా మెరుగైన సమాజం కోసం ఉద్యమించాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు గాదాసు బాపు తెలిపారు. సెప్టెంబర్ 3వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే పద్మశాలీల రాజకీయ శంఖారవ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా జైపూర్ మండల కేంద్రంలో పద్మశాలీ సంఘం మండల అధ్యక్షుడు వేముల మల్లేశ్ ఆధ్వర్యంలో శంఖారవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజకీయ విభాగం రాష్ట్రప్రధాన కార్యదర్శి వొడ్నాల శ్రీనివాస్, రాష్ట్ర ప్రచారకార్యదర్శి దేవసాని నగరాజు, సింగరేణి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చిలువేరు సదానందం పాల్గొన్నారు.

**యువకుల రక్తదానం**

పాతమంచిర్యాల: పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బొంత సత్యవతి అనే వృద్ధురాలికి శుక్రవారం అత్యవసరంగా రక్తం అవసరం కాగా రామకృష్ణాపూర్‌కు చెందిన యువకులు దండు సదానందం, బంగారి సాయికృష్ణ స్పందించి రక్తం అందించారు. మానవత్వంతో స్పందించిన యువకులను పలువురు అభినందించారు.

**సమస్యలు పరిష్కరించాలని వినతి**

కాసిపేట/జన్నారం/చెన్నూర్: మీ సేవా నిర్వాహకుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం కాసిపేటలో డెప్యూటీ తహసీల్దార్ మాణిక్‌రావు, జన్నారంలో వనజా రెడ్డికి, చెన్నూర్‌లో ఈర్ల మల్లికార్జున్‌కు ఆయా మండలాల మీ సేవా నిర్వాహకులు వినతిపత్రాలు అందజేశారు.

**చిన్నారి వైద్యానికి కార్మికుల సాయం**

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట గని కార్మికులు చిన్నారి వైద్యానికి రూ.1.16లక్షల ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం కాసిపేట గనిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, అధికారులు ఆర్థికసాయాన్ని బాధితుడికి గని మేనేజర్ అల్లావుద్దీన్ చేతుల మీదుగా అందించారు. గనిలో కాంట్రాక్ట్ కార్మికుడు అల్లం ఉపేందర్ రెండు నెలల కుమారుడికి పుట్టుకతోనే గుండె సమస్య వచ్చింది. చికిత్సకు అధిక మొత్తంలో ఖర్చు అవుతుండటంతో ఇబ్బందులు పడుతుండటం, ఇతర స్వచ్ఛంద సంస్థలు సాయం చేస్తుండటంతో తమవంతుగా కార్మికులు, అధికారులు స్పందించి ఆర్థికసాయం అందించారు. ఈ సందర్భంగా కార్మికులను గని మేనేజర్ అభినందించారు.

# బీజేపీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి భగ్నం

చెన్నూర్: నిరుపేదలకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిని పోలీసులు భగ్నం చేశారు. బీజేపీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ పెద్దపల్లి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ 5ఎకరాల్లో ప్రగతిభవన్ కట్టించిన కేసీఆర్, పేదలకు రెండు పడకల ఇళ్లు ఇవ్వడం విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సుశీల్‌కుమార్, జిల్లా కార్యదర్శి రఘునందన్, పట్టణ కార్యదర్శి చింతల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.



## సమాచారం

### దరఖాస్తుల ఆహ్వానం

మంచిర్యాలటౌన్: పట్టణంలోని సాంఘిక గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సుమతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 2023–24విద్యా సంవత్సరానికి వివిధ గ్రూపులలో మిగిలిన సీట్ల భర్తీకి ఆసక్తి, అర్హత కలిగిన 2023విద్యా సంవత్సరంలో ఇంటర్ పాసైన విద్యార్థుల నుంచి వివిధ గ్రూపుల్లోని ఖాళీల కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. బీఏలో 9, బీకాం(సీఏ)లో 4, ఎంజెడ్‌సీలో 9, బీజెడ్‌సీలో 7, బీకాం(జనరల్)లో 18, ఎంపీసీలో 17, డాటా సైన్స్‌లో 13 మొత్తంగా 77సీట్లు ఖాళీలున్నాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

నస్పూర్: సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కళాశాల సీసీసీలో 2023–24 విద్యా సంవత్సరానికి పలు విభాగాల్లో లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మెకానికల్–01, మైనింగ్ ఇంజనీరింగ్–01, జూనియర్ అసిస్టెంట్ ఇన్ మెకానికల్–01, ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్ ఇన్ కంప్యూటర్ ల్యాబ్–01, ల్యాబ్ ఇన్‌స్ట్రక్టర్ ఇన్ మైనింగ్ లాబరేటరీ–01, కంప్యూటర్ ఆపరేటర్–01, జూనియర్ అసిస్టెంట్–01, ఖాళీలకు అడ్‌హక్ బేసిస్ ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 9 చివరి తేదీ అని, మరిన్ని వివరాలకు scp. scpolytechnic.com వెబ్‌సైట్‌లో సంప్రదించాలని సూచించారు.

### 30లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి

దండేపల్లి: అక్టోబర్‌లో జరిగే ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే అభ్యాసకులు ఈ నెల 30లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని దండేపల్లి ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ పానుగంటి లచ్చన్న, సహాయ కో ఆర్డినేటర్ సంగర్స్ రాజేశ్వర్‌రావు, శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదేళ్లుగా ప్రవేశం పొంది పరీక్ష రాయనివారు, పరీక్షలు రాసి ఫెయిలైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, గడువు లోగా పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు.

### మెగా ఉద్యోగ మేళా

కాసిపేట: గిరిజన నిరుద్యోగ యువతీ,యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగావకాశాలు కల్పించేందుకు ఈ నెల 29న ఉట్నూరు కుమురం భీం కాంప్లెక్స్‌లో నిర్వహించే ఉద్యోగ మేళాను గిరిజన యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఎంపీడీవో ఎంఏ అలీం తెలిపారు. యువజన శిక్షణ కేంద్రంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు, బయోడేటా, విద్యార్హత, కులధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

### ఏషియన్ పార్కు ప్రారంభం

మంచిర్యాలటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు హైటెక్‌సిటీ కాలనీలో మున్సిపల్ పట్టణ ప్రగతి నిధులు రూ.50లక్షలతో ఏషియన్ టవర్స్‌కు ఎదురుగా ఏర్పాటు చేసిన ఏషియన్ పార్కు అన్ని హంగులతో సిద్ధమైంది. దీంతో శనివారం ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు చేతుల మీదుగా ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. హైటెక్‌సిటీ కాలనీలోని రెండు పార్కుల్లో ఒకదానిని స్పోర్ట్స్ పార్కుగా నిర్మిస్తుండగా, చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా, వాకింగ్ చేసే వారి కోసం వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేసిన ఏషియన్ పార్కును నిర్మించారు. ఎన్నో ఏళ్లుగా ఈ కాలనీవాసులు ఎదురు చూస్తున్న పార్కు నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధం కావడంతో కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### గుడిపేటలో జీపీ భవనం ప్రారంభం

**ఈ రోజు**

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండల గుడిపేట గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రారంభించనున్నట్లు సర్పంచ్ లగిశెట్టి లక్ష్మీరాజన్న తెలిపారు.

### విజయవంతం చేయండి

బెల్లంపల్లి: మున్సిపాలిటీ 4వార్డులో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు పరిధిలోని బృహత్ ప్రకృతివనంలో 3వేల మొక్కలను నాటడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కలెక్టర్ బాదావత్ సంతోష్, అడిషనల్ కలెక్టర్ రాహుల్ హాజరవుతారని తెలిపారు. వార్డు ప్రజలు, కౌన్సిలర్లు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ టికెట్ కోసం దరఖాస్తులు

మంచిర్యాలటౌన్: తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే టికెట్‌ను ఆశిస్తున్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తుండగా, శుక్రవారం మంచిర్యాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ నీలకంటేశ్వర్ దరఖాస్తు చేసుకున్నారు. పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్‌కు దరఖాస్తు అందించారు.

**చెన్నూర్ టికెట్ కోసం రాధిక దరఖాస్తు**

చెన్నూర్: చెన్నూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టిక్కెట్ కోసం రామిల్ల రాధిక గాంధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం ఏఐసీసీ ఎస్సీ, ఎస్టీ కేంద్ర అధ్యక్షుడు రాజేశ్‌లిలోటియాను మర్యాద పూర్వకంగా కలిశారు.

బెల్లంపల్లి: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం ఆఖరు రోజు శుక్రవారం బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆశవహులు పోటా పోటీగా దరఖాస్తు చేసుకున్నారు. రాష్ట్ర మాజీ మంత్రి ,సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడ్డం వినోద్ తన అనుచరులతో కలిసి గాంధీభవన్ వెళ్లి దరఖాస్తు చేశారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి చొప్పదండి దుర్గాభవానీ, బెల్లంపల్లి మండలం చాకేపల్లి ఎంపీటీసీ సభ్యుడు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షుడు ముడిమడుగుల మహేందర్, కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్, న్యాయవాది కాంపల్లి ఉదయ్‌కాంత్ దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు.

## క్రైం కార్నర్..

### ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

తాండూర్: వాగుల నుంచి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను శుక్రవారం జిల్లా మైనింగ్ ఏడీ బాలు పట్టుకున్నారు. కన్నెపల్లి వాగు నుంచి ఎలాంటి అనుమతి లేకుండా తాండూర్‌కు రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారంతో మైనింగ్ ఏడీ మాటు వేసి పట్టుకున్నారు. తాండూర్ గ్రామ శివారు ప్రాంతంలో ట్రాక్టర్లను పట్టుకుని తాండూర్ పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### సీఎంఓకు సన్మానం

రామకృష్ణాపూర్: స్థానిక సింగరేణి ఏరియా ఆసుపత్రిని శుక్రవారం సీఎంఓ వెంకటేశ్వర్‌రావు సందర్శించారు. ఈ నెలలో ఆయన పదవీవిరమణ చేస్తుండటంతో ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సీఎంఓను శాలువాతో సత్కరించారు.

నస్పూర్: చీఫ్ మెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, డీజీఎం సివిల్ శివరావు ఈ నెల 31న పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వారికి శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో, ఆర్‌కే 8 డిస్పెన్సరీలో వేరు వేరుగా జరిగిన కార్యక్రమాల్లో జీఎం సంజీవరెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.

# ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోండి

దండేపల్లి/కాసిపేట/నెన్నెల: అక్టోబరు ఒకటి 2023నాటికి 18 సంవత్సరాలు నిండబోయే ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్లు సూచించారు. ఈ నెల 26, 27తేదీల్లో, సెప్టెంబర్ 2, 3తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఫారం నంబర్ 6 ద్వారా బీఎల్‌వోలకు దరఖాస్తు చేసుకోవచ్చునని, ఓటరునమోదు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో సైతం దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించారు. కార్యక్రమంలో దండేపల్లి తహసీల్దార్ సంధ్యారాణి, కాసిపేట తహసీల్దార్ వేణుగోపాల్, నెన్నెల తహసీల్దార్ ప్రసాద్ పాల్గొన్నారు.

**బూత్ అధికారుల సదస్సు**

మంచిర్యాలటౌన్: మండలంలోని పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఓటరు స్పెషల్ కాంపిన్ డే 26, 27 తేదీల్లో రెండు రోజుల పాటు బూత్ స్థాయిలో అందుబాటులో ఉండి, కొత్త ఓటరు నమోదు, చనిపోయినా, గ్రామం నుంచి వెళ్లిపోయిన వారి లిస్టును, షిఫ్టెడ్ లిస్టులపై ఆర్డీవో శ్రీరాములు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ బోజన్న, డిప్యూటీ తహసీల్దార్ అంజలి, ఎన్నికల సీనియర్ సహాయకులు శ్రీహరి, బీఎల్‌వో సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.


బీఎల్‌వోలకు ఓటర్ల జాబితా, ఫారంలను అందిస్తున్న అధికారులు